గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.జి. చంద్రయ్య

మరియు

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.యు.దుర్గా ప్రసాద రావు

**ఎఫ్.సి.ఏ.యం.పి.నెం.613/2015**

**మరియు**

**ఎఫ్.సి.ఏ.నంబరు.142/2015**

**ఉమ్మడి ఉత్తర్వులు** : *(తీర్పు రాసి వెలువరించిన వారు గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.యు.దుర్గాప్రసాద్)*

పిటిషనర్ మరియు ప్రతివాది తాము దాఖలు చేసిన ఒప్పంద పత్రం నమోదు చేసి అందులోని నిబంధనలు, షరతుల ప్రకారం తమ వివాహం రద్దు పరుస్తూ విడాకులు మంజూరు చేయాల్సిందిగా కోరుతూ ఎఫ్.సి.ఏ.ఎం.పి. నంబరు.613/2015 (ఎఫ్.సి.ఏ నంబరు.142/2015) దాఖలు చేశారు.

ఈ రోజు పిటిషనర్ మరియు ప్రతివాది ఇరువురూ కోర్టు ముందు తమ తమ న్యాయవాదులు శ్రీ.యం.సుదర్శన్ (పిటిషనర్ తరపున విద్యావంతుడైన న్యాయవాది) మరియు శ్రీ సి.హెచ్.శ్రీనివాస్ (ప్రతివాది తరపున విద్యావంతుడైన న్యాయవాది)తో పాటుగా హాజరైనారు. ఓ.పి.నంబరు.1274/2011లో 19-01-2015న అదనపు కుటుంబ న్యాయస్థానం, హైదరాబాద్ వెలువరించిన తీర్పును సవాలు చేస్తూ అప్పీలుదారు/భర్త ఎఫ్.సి.ఏ నంబరు.142/2015 దాఖలు చేశాడు. తనకు పిటిషనర్ మరియు ప్రతివాదికి (భార్య)మధ్య  జరిగిన వివాహాన్ని రద్దు చేయాల్సింది కోరుతూ అప్పీలుదారు/ భర్త హిందూ వివాహ చట్టంలోని సెక్షన్ 13(1) (ఐ) మరియు (iii) కింద ఓ.పి.నంబరు.1274/2011

దాఖలు చేశాడు. కుటుంబ న్యాయస్థానం 19-01-2015న సదరు ఓ.పి.ని కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అందువల్ల అప్పీలుదారు/భర్త ఈ అప్పీలు దాఖలు చేశాడు. అప్పీలు పెండింగులో ఉండగా, పార్టీలు ప్రస్తుత ఒప్పంద పిటిషనరు దాఖలు చేశారు.

పిటిషనర్ మరియు ప్రతివాది దాఖలు చేసిన ఒప్పంద పత్రంలోని వివరాలు ప్రకారం ఇరు పార్టీలు ప్రస్తుత మరియు భవిష్య వ్యాజ్యలకి ముగింపు పలికే ఉద్దేశంతో పరస్పర సమ్మతితో తమ మధ్యనున్న వివాదాలు సామరస్యంగా పరిష్కరించుకోవాలని నిర్ణయించుకున్నారు. వివాహము తరువాత వీరికి పిల్లలు కలగలేదు. ఒప్పందంలోని నిబంధనలు, షరతుల ప్రకారం భర్త రూ.6,00,000/- ప్రతివాది/భార్యకి ఆమె క్లెయిముల నిమిత్తం పూర్తి మరియు అంతిమ పరిష్కారంగా ఇవ్వడానికి అంగీకరించారు. సదరు మొత్తంలో రూ.1,00,000/- 13.10.2015న చెల్లించడంతో దాన్ని భార్య స్వీకరించి దానికి వేరు రశీదు ఇవ్వడం కూడా జరిగింది. మిగిలిన మొత్తం రూ.5,00,000/- ఈ రోజు భార్యకి డిమాండ్ డ్రాఫ్ట్ నంబరు.047029, తేదీ.26-10-2015, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దూర్ దర్శన్ బ్రాంచ్, హైదరాబాదులో చెల్లించే విధంగా భర్త ఇవ్వడం జరిగింది. మరియు ప్రతివాది-భార్య ఇరుపక్షాల న్యాయవాదుల సమక్షంలో సదరు మొత్తాన్ని స్వీకరించినట్లుగా అంగీకరించింది. ఇరు పక్షాలు తమకు, ఒకరికొకరికి విరుద్ధంగా శాశ్వత మనోవర్తి సహితంగా ఎలాంటి క్లెయిములు లేవని అంగీకరించారు.

ఇరువర్గాలు ఒక ఒప్పందానికి వచ్చినందువల్ల, నిబంధనలు ఒప్పంద షరతులు ఇరువర్గాలకి చదివి వినిపించడమైనది. వాటిని వాళ్లు అర్ధం చేసుకుని ఒప్పంద పత్రం తమకి అంగీకారమేనన్నట్టుగా తమ సమ్మతిని తెలియజేశారు.

ఆ కారణంగా ఒప్పంద పత్రంలోని నిబంధనలు, షరతులు నమోదుచేస్తూ, ఎఫ్.సి.ఏ.యం.పి.నంబరు.613/2015 అనుమతించడమైనది. పర్యవసానంగా,

ఎఫ్.సి.ఏ.నంబరు.142/2015 ఒప్పంద పత్రంలోని నిబంధనలు, షరతుల కనుగుణంగా అనుమతిస్తూ అప్పీలుదారు మరియు ప్రతివాదుల వివాహం రద్దు చేయడమైనది.

ఫలితము గా, ఇతర పిటిషన్లు పెండింగ్ లో ఉంటే, అవి ముగించడమైనది. ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వు లేవు.

*న్యాయమూర్తి జి.చంద్రయ్య*

*న్యాయమూర్తి శ్రీ యు. దుర్గా ప్రసాద్ రావు*

తేదీ: 28.12.2015